# శ్రీమద్భగవద్గీత

## శ్రీ రామానుజభాష్యము

తెలుగు తాత్పర్యంతో





డా॥ నల్లంతిగళ్ లక్ష్మీ నరసింహాచార్య
విశ్రాంత ఆంధ్రోపన్యాసకులు

ప్రకాశకులు
గాయత్రీ ప్రచురణలు
హైద్రాబాద్ - 10

# శ్రీమద్భగవద్గీత

## శ్రీరామానుజభాష్యము

### యామున మునీంద్రుల గీతార్థసంగ్రహము

తెలుగు తాత్పర్యంతో

## ప్రథమ షట్కము


తాత్పర్య రచన

**డా. నల్లంతిగళ్ లక్ష్మీ నరసింహాచార్య**

విశ్రాంత ఆంధ్రోపన్యాసకులు



**గాయత్రీ ప్రచురణలు** హైదరాబాద్–10

Srimad Bhagavadgeeta
Ramanuja Bhasham
Translated By Dr. N.L.Narasimha charya

**ప్రతులు : 1000**
**ముద్రణ : 2010**
**వెల : రూ 400/-**

ప్రతులకు :
**శ్రీమతి యన్. రంగనాయకమ్మగారు,**
7-1-110, రెడ్డి ఎన్‌క్లేవ్,
దేవుని అల్వాల, హైదరాబాదు - 500010,
సెల్ : 9247355, 9704168678

ముద్రణ :
**దీప్తి టెక్నికలర్ ప్రింటర్స్,**
గాంధీ నగర్, హైదరాబాద్,
సెల్ : 9949703224

## కృతజ్ఞతాంజలి

**రామానుజార్య దివ్యాజ్ఞా ప్రతివాసరముజ్జ్వలా।**
**దిగంతవ్యాపినీ భూయాత్ సాహి లోకహితైషిణీ॥**

అంటూ పూర్వాచార్యులు తన్మయులై భగవద్రామానుజల గురించి మంగళాశాసనము చేసి ముందు వారికి తరింపజేసినారు. అస్మదాదులను ముందు వారిని తరింప జేస్తున్నారు. ఆ భగవద్రామానుజుల సహస్రాబ్ది సమీపిస్తున్న ఈ సమయాన నా వంటి భగవద్రామానుజ పాదరేణువు నాకు తోచినట్లు భగవద్రామానుజ పదసేవ చేయాలని సంకల్పించినాను. శ్రీభాష్యం వంటి ఉద్ గ్రంథాలకు, భగవద్రామానుజస్వామి అనుగ్రహించిన శరణాగతి గ్రంథాలకు వ్యాఖ్యాతలు అనేక మంది ఉన్నారు. అట్లేగీతా భాష్యానికి కూడా సుప్రసిద్ధ విద్వాంసులు వ్యాఖ్యానం వ్రాసి అనుగ్రహించినారు. లోకోభిన్నరుచిః దానికి కారణాలు వెదకుట వృథా ప్రయాస. నవ్యతకై ప్రాకులాడుట మానవుని నైజము.

అందువల్ల పెద్దలు వ్రాసిన వ్యాఖ్యానాలలో తప్పులెన్నక, మూలాన్ని కలిపి అందిస్తున్నాననే నవ్యతా గుణంతో వ్రాశాను. ఇది ప్రతి పదార్థము కాదు. పలానా పదానికి అర్థం కనిపించలేదని బాధ చెందవద్దు. నా దృష్టి సంపూర్ణంగాతా తాత్పర్యం మీదే ఉంది. పాఠకునికి విషయం అర్థం కావడమే ప్రధానం కాని ప్రతిప్రదార్థం కాదని మరొక్కమారు విన్నవించుకుంటున్నాను.

జగదుద్ధారణ కొరకు భగవద్రామానుజులు చేసిన మహాతర కార్యక్రమాన్ని పది మందికి అర్థమయ్యేటట్లు చూపిద్దామని నా ప్రయత్నం.

పెద్దలు దీన్ని చూచి పరవాలేదంటే చాలు నా ప్రయత్నం సఫలమైనట్లే.

నా పుస్తకాన్ని వీలైనంతవరకు నిర్దుష్టంగా రూపొందించటం కొరకు పండిత ప్రకాండుల సహాయం తీసికోవడం జరిగింది. వారు సత్కర్మలో ఆత్మీయంగా సహాయం చేస్తున్నట్లు భావించారే తప్ప తప్పులు దిద్దుతున్నట్లు భావించలేదు.

నాపైనున్న ఆత్మీయతతో ఇది ఒక పనిగా భావింపక చేసిన ఆత్మీయులు ఆచార్య బి. నరసింహాచార్యుల వారికి విశ్రాంత సంస్కృత శాఖాధ్యక్షులు ఉస్మానియా విశ్వవిద్యాలయం డా కిడాంబి నరసింహాచార్యులు ఉపన్యాసకులు విశ్రాంతోపన్యాసకులు, డా॥ లక్ష్మణ చక్రవర్తిగారు, డా॥ కె.వి. నరసింహాచార్యులు విశ్రాంతోపన్యాసకులకు హార్దికమైన కృతజ్ఞతాభివందనములు.

ఎందరు చూచినా ఎంత జాగ్రత్తగా పరిశీలించినా జ్ఞాతా జ్ఞాతములుగా పొరపాట్లు జరిగియుండుటకు అవకాశమున్నది **కావున సహృదయులు, విజ్ఞులైన పెద్దలు పెద్దమనసుతో వాటిని సూచిస్తే మలి ముద్రణలోనైనా వాటిని చక్కదిద్దుకుంటానని సవినయంగా విజ్ఞాపన జేస్తున్నాను.**

ఈ గ్రంధానికి అనువాదామృతము పేర ముందుమాట వ్రాసి నా గ్రంధమును అమృతమయము చేసిన ఆత్మీయులు పరమ ప్రసిద్ధులు పండితులు డా॥ కందాడై రామానుజాచార్య స్వామివారు. వారి వచోమృతము వలన పాఠకులు కూడా ఆనందామృతమున డోలలాడుట తథ్యము. అట్టి స్వామి వారికి శతధా కృతజ్ఞతాభివందనములు సమర్పించుకొనుచున్నాను.

ఇట్టి బృహద్గ్రంథమును ముద్రించుకొనుట చాలా కష్ట సాధ్యమైన పని. ఈరోజుల్లో ధార్మిక గ్రంధాలను అచ్చు వేయుటే కష్టసాధ్యము. ఎవరినో పట్టుకొని ముద్రించినా దాన్ని అమ్ముకోవడం బహు కష్టసాధ్యము. పాఠకునికి పుస్తకం పుస్తకానికి పాఠకుడు లభించకుండ పోతున్న రోజులివి.

ఈ సందర్భంలో కల్పతరువువలె నాకు దొరికినవారు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీరంగ రామానుజ జీయర్ స్వామి కాకినాడవారు. ఆ స్వామి వారి యొక్క దివ్యానుగ్రహము వల్ల అనేక ధార్మిక గ్రంథాలను ముద్రించగలిగినాను. వ్యాప్తి చేయగలిగినాను. ఆ స్వామివారి కృప వల్ల పాంచరాత్రాగామోక్త భగవదారాధన విధి మూడవ ప్రచురణ గూడా జరిగింది. అట్లే శ్రీమద్వాల్మీకి రామాయణాన్ని ప్రచురిస్తున్నప్పుడు శ్రీశ్రీశ్రీ స్వామివారు అభయహస్తమిచ్చి తగు విరాళాన్ని కృప సేయుటే కాక 400 కాపీలు పునర్వసు పారాయణానికై తీసికొని వేయి

మందితో న భూతో న భవిష్యతి అన్నట్లు కార్యక్రమాన్ని తీర్చిదిద్దిన ఘనత శ్రీస్వామివారిదే ప్రస్తుతం కూడా స్వామివారి ఆపన్న హస్తం నా వెనకాల ఉంది. వారికి ఎన్ని విధాలా దాసోఽహములు చెప్పుకొన్నా తక్కువే.

ఇక పుస్తకానికి మంగళాశాసనములు చేసి ప్రోత్సహించిన.

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిననారాయణ జీయర్ స్వామివారి పాదపద్మములకు శ్రీ భాష్యకార సిద్ధాంతపీఠం భీమవరం వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీరామచంద్ర జీయర్ స్వామి వారి పాదపద్మములకు శ్రీ విశిష్టాద్వైతపీఠం కరీంనగర్ వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీకృష్ణయతీంద్రరామానుజ జీయర్ స్వామి పాదపద్మాలకు.

అనేకానేక దాసోఽహములు తెలుపుకుంటున్నాను. చివరిది శ్రీ వైష్ణవంలో ఆచార్యులు సాక్షాత్కరిస్తే పరమాత్మ తప్పక సాక్షాత్కరిస్తాడని అంటారు. ఆ ఏడుకొండల స్వామి దివ్యానుగ్రహం లేకపోతే నేనిన్ని ధార్మిక గ్రంథాలు ముద్రించేవాణ్ణి కాదు. పాఠకులకు అందుబాటులో ఉంచగలిగేవాణ్ణి కాదు. ఈ గ్రంథానికి కూడా ఆ స్వామి కృపాకటాక్షం పరిపూర్ణంగా ఉన్నందువలననే ముద్రించగలుగుతున్నాను. ఆ స్వామికి సాష్టాంగ ప్రణామాలకు మించి ఏమి సమర్పించుకోగలను. అట్లే

ఈ గ్రంథ ముద్రణకై తగు ఆర్థిక వనరులను సమకూర్చిన గౌ॥ ఐ.వై.ఆర్. కృష్ణారావుతిరుమల తిరుపతి దేవస్థానముల కార్యనిర్వహణాధికారి గారికి కులిర్ గారికి ప్రధాన సంపదకులకు, కృతజ్ఞతాభివందనలు సమర్పించుకొంటున్నాను.

అట్లే ఈ గ్రంథాన్ని సుందరంగా సకాలంలో ముద్రించి పెట్టిన దీప్తి టెక్నికలర్ ప్రింటర్స్ యజమాని బ్ర॥శ్రీ॥ కౌండిన్య శాస్త్రిగారికి, వారి సిబ్బందికి కృతజ్ఞతాభివందనులు.

అట్లే అక్షరదోషాలను సరిదిద్దుకోవడంలో కంప్యూటర్‌పై తగు సూచనలను చేస్తూ సహకరించిన సోదరుడు ఎన్. వేణుకు ఇంకను సహకరించిన మాన్యులకందరికీ ధన్యవాదాలంద జేసికొంటున్నాను.

దాసుడు

డా. నల్లంతిగళ్ లక్ష్మీ నరసింహాచార్య

# భగవద్రామానుజ సంబంధి
# నిత్యానుసంధేయ శ్లోకవిశేషాః

న చేద్రామానుజేత్యేషా చతురా చతురక్షరీ ।
కామవస్థాం ప్రపద్యంతే జంతవో హంత మాదృశాః ॥ 1
పుణ్యాంభోజ వికాసాయ పాపధ్వాంతక్షయాయ చ ।
శ్రీమానావిరభూద్భూమౌ రామానుజ దివాకరః ॥ 2
తృణీకృతవిరించాది నిరంకుశవిభూతయః ।
రామానుజ పదాంభోజ సమాశ్రయణశాలినః ॥ 3
కాషాయశోభి కమనీయ శిఖానివేశం దండత్రయోజ్జ్వలకరం విమలోపవీతం ।
ఉద్యద్దినేశనిభముల్లసదూర్ధ్వపుండ్రం రూపం తవాస్తు యతిరాజ దృశోర్మమాగ్రే॥
వందే వేదాంతకర్పూర చామీకర కరండకమ్ ।
రామానుజార్యమార్యాణాం చూడామణిమహర్నిశమ్ ॥ 5
ఉపవీతినమూర్ధ్వపుండ్రవంతం త్రిజగత్పుణ్యఫలం త్రిదండహస్తమ్ ।
శరణాగత సార్థవాహమీడే శిఖయా శేఖరిణం పతిం యతీనామ్ ॥6
అనిశం భజతామనన్యభాజాం చరణాంభోరుహమాదరేణ పుంసామ్ ।
వితరన్నియతం విభూతిమిష్టాం జయ రామానుజ! రంగధామ్ని నిత్యమ్॥
యో నిత్యమచ్యుతపదాంబుజయుగ్మరుక్మవ్యామోహతస్తదితరాణి తృణాయమేనే
అస్మద్గురోర్భగవతోఽస్య దయైకసింధోః రామానుజస్య చరణౌ శరణం ప్రపద్యే॥
ఏతాని తాని భువనత్రయ పావనాని సంసారరోగశకలీకరణౌషధాని ।
జిహ్వాతలే మమ లిఖాని యథా శిలాయాం రామానుజేతిచతురాణ్యమృతాక్షరాణి॥
నమః ప్రణవశోభితం నవకషాయఖండాంబరం
త్రిదండపరిమండితం త్రివిధతత్త్వనిర్వాహకమ్ ।
దయాంచిత దృగంచలం దళితవాదివాగ్వైభవం
శమాది గుణసాగరం శరణమేమి రామానుజమ్ ॥ 10
రామానుజార్య చరణద్వంద్వ కైంకర్యవృత్తయః ।
సర్వావస్థాసు సర్వాసు ధారకాః పోషకాశ్చ మే ॥ 11

పుండ్రైర్ద్వాదశభిర్యుతం విలసితం దండైస్త్రిభిర్మండితం
కాషాయేణ శిఖోపవీతరుచిరం దోర్మూల చక్రాంబుజమ్ ।
ఆసీనం జలజాసనైశ్చ తులసీ పద్మాక్ష మాలాంచితం
యుక్తం చాంజలిముద్రయా రవినిభం శ్రీభాష్యకారం భజే ॥ 12

శ్రీభాష్యకారో జయతు రామానుజ జగద్గురుః ।
ముముక్షూణాం చ సర్వేషాం శ్రీమదష్టాక్షరప్రదః ॥ 13

జేజీయతాం భవపయోనిధితుంగభంగ సంక్షుబ్ధ బద్ధజనతావనకర్ణధారః ।
రామానుజో యతిపతిర్విచకార యోసావష్టాక్షరీమమృతసౌధసువర్ణకుంచీమ్॥

సత్యం సత్యం పునస్సత్యం భాష్యకారో జగద్గురుః ।
స ఏకస్సర్వలోకానాముద్ధర్తా నాస్తి సంశయః ॥ 15

పాషండసాగర మహాబడబాముఖాగ్నిః శ్రీరంగరాజచరణాంబుజమేలదాసః ।
శ్రీవిష్ణులోకమణిమండపమార్గదాయీ రామానుజో విజయతేయతిరాజరాజః॥

శ్రీభాష్యం సకలశ్రుతి స్మృతి లసత్సూత్రార్థ నిర్ణాయకం
సద్వర్ణాశ్రమధర్మిణాం పరపదం విష్ణుః పరం కారణమ్ ।
కల్యాణాఖిలసద్గుణః ఫలద ఇత్యర్థాన్ వివృణ్వత్పరం
వందే భాష్యకృతిం హరిం యతిపతిం సిద్ధాంత సంస్థాపనమ్ ॥17

మేషార్ద్రాసంభవం విష్ణోః దర్శనస్థాపనోత్సుకమ్ ।
తుండీరమండలే శేషమూర్తిం రామానుజం భజే ॥ 18

కల్యబ్దే దివ్యకుంభే బుధజనవినుతే వత్సరే పింగళాఖ్యే
చైత్రే మాసే గతే చ త్రియుత దశదినే దీప్యమానే హిమాంశౌ ।
పంచమ్యార్ద్రాసమేతే సురగురుదివసే కర్కటాఖ్యే చ లగ్నే
శ్రీమాన్రామాజార్యస్సమజని నిగమాదాత్మసంరక్షణార్థమ్ ॥ 19

శ్రీమన్మహాభూతపురే శ్రీమత్కేశవయజ్వనః ।
కాంతిమత్యాం ప్రసూతాయ యతిరాజాయ మంగళమ్ ॥ 20

శేషో వా సైన్యనాథో వా శ్రీపతిర్వేతి సాత్త్వికైః
వితర్క్యాయ మహాప్రాజ్ఞైః భాష్యకారాయ మంగళమ్ ॥ 21

**అస్మద్గురుభ్యో నమః**

**శ్రీమతే రామానుజాయ నమః**

**శ్రీ యాదగిరి లక్ష్మీనృసింహ పరబ్రహ్మణే నమః**

**శ్రీమద్యామున ముని విరచిత**

## గీతార్థ సంగ్రహము

**విగాహే యామునం తీర్థం సాధుబృందావనే స్థితమ్।**
**నిరస్త జిహ్మగస్పర్శే యత్ర కృష్ణః కృతాదరః ॥**

ఇది మంగళాచరణ శ్లోకమువంటిది. సాధారణముగా మంగళాచరణమును గ్రంథకర్త ఆశీర్నమస్క్రియా వస్తునిర్దేశ పూర్వకముగా చేయును. కాని ప్రపన్నులకు భగవత్కైంకర్యము మీద ఉన్న మక్కువ శాస్త్రనియమములపైన కనిపించదు. శ్రీమన్నారాయణుని తనివితీరా స్తుతించుటే వారి లక్ష్యము. ఆ విధముగా వారు స్తుతించుచున్నప్పుడు వారి శిష్యులో, అనుచరులో శ్లోకరూపమైన స్తుతిని లిఖించి దానిని ఆ స్తుతికి అనుసంధానము చేయుచున్నట్లు కనిపించుచున్నది. తరువాతి కాలమున, పెద్దలు చేసిన స్తుతితో పాటు ఆ శ్లోకములు కూడ మంగళాచరణరూపమున ప్రచారమునకు వచ్చినట్లున్నవి. వారి శిష్య ప్రశిష్యులు తమ ఆచార్యుని స్తోత్రముతో పాటు ఆ శ్లోకమును కూడ అనుసంధించుటచే స్తోత్రసంబంధమున్నట్లు కనిపించును. కొన్ని సందర్భములలో ఈ మంగళాచరణ శ్లోకమును రచించినవారి పేరు కనిపించదు.

ఉదాహరణకు– వైష్ణవ తిరుమాళిగలలో సుప్రసిద్ధమైన ముకుందమాలకు ముందున్న ఘుష్యతే యస్య నగరే అను ఆచార్యనమస్కారరూపమైన శ్లోకమును రచించినవారెవ్వరో తెలియదు. అదేవిధముగా ఇక్కడా కనిపించును. యామున మునీంద్రులు లోకోపకారమునకై, శ్రీమన్నారాయణుడు సుమారు 700 శ్లోకములలో చెప్పిన గీతకు అతిసంగ్రహముగా 32 శ్లోకములలో అర్థమును తెలిపినారు. అది గీతార్థసంగ్రహముగా ప్రసిద్ధిగాంచినది. భగవద్రామానుజులు కూడ భగవద్గీతకు భాష్యాన్ని రచించుటకు ముందు యామునుల గీతార్థసంగ్రహాన్ని అధ్యయనం చేసినట్లు ఉన్నారు. అందువల్లనే తమ మంగళశ్లోకమున ఆచార్యస్తుతి చేసినారు. గీతార్థసంగ్రహమునకు మంగళరూపమున కనిపించుచున్న ఈశ్లోకమును వారి శిష్యులో, ప్రశిష్యులో చేర్చియుందురు. దాని తాత్పర్యమిది ః–

యామున మునీంద్రులు పరమపవిత్రమైన యమునా తీర్థము(నది) వంటి వారు. యమునానది బృందావనసమీపమున ఉండగా యామునులు సాధుపుంగవుల సమీపమున ఉందురు. కాళియసర్పదమనము తరువాత శ్రీకృష్ణపరమాత్మ యమునాతీరమున విహరించుచు, అవగాహనము చేయుచు, దానియందు తన మక్కువను మిక్కిలి చూపినాడు. ఇచ్చట యామునులు విపరీతార్థములను చేయు పండితులను జయించినందువలన శ్రీకృష్ణపరమాత్మ ఆ మునీంద్రునిపై ఎక్కువ అనుగ్రహమును చూపినాడు. అట్టి యమునా తీర్థమువంటి యామునమునీంద్రుల వచనామృతమున ప్రవేశింతును అని భావము.

**గీతాశాస్త్రమున చెప్పినతత్వమును సంక్షిప్తముగా ఈ శ్లోకమున తెలియజేయుచున్నాడు.**

**స్వ ధర్మ జ్ఞాన వైరాగ్య సాధ్య భక్త్యేకగోచరః ।**
**నారాయణః పరం బ్రహ్మ గీతాశాస్త్రే సమీరితః ॥ 1**

పరమాత్మయైన శ్రీమన్నారాయణుడు భక్తిచేతమాత్రమే లభించును. అట్టి భక్తిని పొందవలెనన్నచో తనవర్ణమునకు ఆశ్రమమునకు శాస్త్రము నిర్దేశించిన ధర్మమును తెలిసి ఆచరింపవలెను. అట్లే పరమాత్మకు వ్యతిరిక్తమైనవాటియందు వైరాగ్యము కలిగియుండవలెను. అట్టి జ్ఞాన, వైరాగ్యసాధ్యమైన భక్తిచే లభ్యుడగు శ్రీమన్నారాయణుడే ఈ గీతాశాస్త్రమున ప్రతిపాదింపబడిన పరతత్వము అని తెలిసికొనవలెను.

**ఇప్పుడు మూడు శ్లోకములచేత గీతయందలి మూడు (ప్రథమ, మధ్యమ, అంతిమ) షట్కములందు చెప్పిన అర్థమును తెలుపుచున్నాడు.**

**జ్ఞానకర్మాత్మికే నిష్ఠే యోగలక్ష్యే సుసంస్కృతే ।**
**ఆత్మానుభూతి సిద్ధ్యర్థే పూర్వషట్కేన చోదితే ॥ 2**

ప్రథమ షట్కమున ప్రధానముగా చెప్పబడినవి కర్మయోగము, జ్ఞానయోగములు, వాటి లక్ష్యము ఆత్మావలోకనరూప యోగము. ఆత్మానుభవము సిద్ధించుటకే ఈ రెండు యోగములు తొలి అధ్యాయములందు చక్కగా వివరింపబడినవి.

**ఇట్లు ప్రథమ షట్కమున అపర(ఆత్మ)తత్వము తెలిసికొనుటకు ఉపాయములైన కర్మ జ్ఞానయోగములుచెప్పబడగా మధ్యమషట్కమున పరతత్వోపాయమును తెలుపుచున్నాడు.**

**మధ్యమే భగవత్తత్త్వ యాథాత్మ్యావాప్తి సిద్ధయే ।**
**జ్ఞాన కర్మాభినిర్వర్త్యో భక్తియోగః ప్రకీర్తితః ॥ 3**

మధ్యమషట్కమున ప్రధానముగా చెప్పబడినది భక్తియోగము, దానివలన భగవత్తత్వము యొక్క యథార్థస్థితి సిద్ధించును. భక్తి యోగము, కర్మ జ్ఞానయోగములవలననే సిద్ధించును.

**ప్రధాన పురుషవ్యక్త సర్వేశ్వర విచింతనమ్।**
**కర్మధీర్భక్తిరిత్యాది పూర్వశేషోఽంతిమోదితః ॥4**

పూర్వషట్కములు రెండిటియందు కర్మయోగము, జ్ఞానయోగము, భక్తియోగము, చెప్పబడగా అంతిమషట్కమున ప్రధానము (ప్రకృతి), పురుషుడు, వ్యక్తము (చేతనాచేతనములు) పరమాత్మ గురించి చెప్పబడినది.

**ఆ విధముగా షట్కత్రయమందున్న విషయమును సంక్షిప్తముగా తెలిపి గీతాశాస్త్రావతరణరూపమైన ప్రథమాధ్యాయవిషయమును క్లుప్తముగా చెప్పుచున్నాడు.**

**అస్థాన స్నేహ కారుణ్య ధర్మాధర్మధియాఽకులమ్ ।**
**పార్థం ప్రపన్నముద్దిశ్య శాస్త్రావతరణం కృతమ్ ॥ 5**

అర్జునునకు తన బంధువులు మొదలగువారిపై యుద్ధసమయమునకు తగని స్నేహము, కరుణ ఏర్పడినవి. అందువలన యుద్ధ ధర్మమును అధర్మముగా భావించుచు వ్యాకులము చెంది చివరకు నేను నీ శరణుజొచ్చితిని ధర్మమును ఉపదేశింపుమని పరమాత్మను కోరెను. అట్టి అర్జునుని ఉద్దేశించి గీతాశాస్త్రావతరణము (ఉపోద్ఘాతము) ప్రథమాధ్యాయమున చేయబడినది.

**నిత్యాత్మాఽసంగ కర్మేహాగోచరా సాంఖ్యయోగధీః ।**
**ద్వితీయే స్థితధీలక్ష్యా ప్రోక్తా తన్మోహశాంతయే ॥ 6**

ద్వితీయాధ్యాయమున అర్జునునికి కలిగిన మోహమును పోగొట్టుటకై, ఆత్మ నిత్యమని, స్థితప్రజ్ఞ గల సాంఖ్యయోగము ప్రవచింపబడినది. ఆ సాంఖ్య యోగమున ఫలాసక్తిలేక కర్మానుష్ఠానమును చేయవలెననియు చెప్పబడినది.

**అసక్త్యా లోకరక్షాయై గుణేష్వారోప్య కర్తృతామ్ ।**
**సర్వేశ్వరే వా న్యస్యోక్తా తృతీయే కర్మకార్యతా ॥ 7**

జ్ఞానులు కర్మచేయనిచో వారిని చూచి ఇతరులు కూడా కర్మను ఆచరింపరు. కావున లోకమును భ్రష్టుపట్టించినవారగుదురు. అందువలన లోకమును సన్మార్గములో నడిపించుటకు కర్మఫలమునందు ఎట్టి ఆసక్తి చూపక కర్తృత్వమును గుణములందు ఆరోపించి కాని, సమస్త జీవులకు శేషిభూతుడైన పరమాత్మయందే కర్తృత్వమును ఉంచి కాని కర్మలనాచరింపవలెనని తృతీయాధ్యాయమున చెప్పబడినది.

**ప్రసంగాత్ స్వస్వభావోక్తిః కర్మణోఽకర్మతాఽస్య చ ।**
**భేదాః జ్ఞానస్య మాహాత్మ్యం చతుర్థాధ్యాయ ఉచ్యతే ॥ 8**

చతుర్థాధ్యాయమున శ్రీకృష్ణపరమాత్మ ప్రసంగవశమున భగవంతునియొక్క అసాధారణ స్వభావమును, కర్మయొక్క అకర్మత్వమును (జ్ఞానాకారత్వమును), కర్మభేదములను, జ్ఞానముయొక్క మాహాత్మ్యమును విశదీకరించినాడు.

**కర్మయోగస్య సౌకర్యం శైఘ్ర్యం కాశ్చన తద్విధాః ।**
**బ్రహ్మజ్ఞాన ప్రకారశ్చ పంచమాధ్యాయ ఉచ్యతే ॥ 9**

పంచమాధ్యాయమున జ్ఞానయోగముకంటె కర్మయోగము చాలా సులభమని, శీఘ్రముగా ఆత్మజ్ఞానమును కలిగించునని చెప్పుచు, కొన్ని కర్మయోగభేదములు, బ్రహ్మజ్ఞానము సాధించు విధానము చెప్పబడినవి.

**యోగాభ్యాసవిధిర్యోగీ చతుర్ధా యోగసాధనమ్ ।**
**యోగసిద్ధిస్స్వయోగస్య పారమ్యం షష్ఠ ఉచ్యతే ॥ 10**

ఆరవ అధ్యాయమున (ఆత్మావలోకనమనెడు) యోగమును అభ్యసించు పద్ధతి, యోగ సమదర్శన విపాకదశలు నాలుగనియు, అభ్యాసవైరాగ్యాదులైన యోగస్థానములు, యోగము సిద్ధించుట, స్వ(భగవంతుని)యోగమైన భక్తియోగముయొక్క గొప్పదనము వర్ణింపబడినవి.

**స్వయాథాత్మ్యం ప్రకృత్యాఽస్య తిరోధిశ్శరణాగతిః ।**
**భక్తిభేదః ప్రబుద్ధస్య శ్రైష్ఠ్యం సప్తమ ఉచ్యతే ॥ 11**

ఏడవఅధ్యాయమందు సర్వేశ్వరుడు,సర్వశేషియైన పరమాత్మయొక్క స్వరూప యాథాత్మ్యము,భగవత్స్వరూపజ్ఞానము ప్రకృతిచే మరుగుపడుట, భగవత్ప్రాప్తికి ఉపాయమైన శరణాగతి,ఉపాసకభేదము, జ్ఞానిశ్రేష్ఠత్వము వివరింపబడినవి.

**ఐశ్వర్యాక్షర యాథాత్మ్య భగవచ్ఛరణార్థినామ్ ।**
**వేద్యోపాదేయభావానామ్ అష్టమే భేద ఉచ్యతే ॥ 12**

ఎనిమిదవ అధ్యాయమున భగవంతుని సేవించువారు మూడు విధములుగా (ఐశ్వర్యార్థులు, ఆత్మస్వరూపమును తెలిసికొనువారు, మోక్షార్థులు) ఉందురని, వారి వేద్యములు, ఉపాదేయభావములయొక్క భేదములు తెలుపబడినవి.

**స్వ మాహాత్మ్యం మనుష్యత్వే పరత్వం చ మహాత్మనామ్ ।**
**విశేషే నవమే యోగః భక్తిరూపః ప్రకీర్తితః ॥ 13**

నవమాధ్యాయమున పరమాత్మమాహాత్మ్యము, మానవుడుగా ఉన్నను అతని పరత్వమట్లే ఉండునని, మహాత్ముల విశేషము, భక్తియోగము అనునవి ప్రధానముగా వివరింపబడినవి.

**స్వ కల్యాణగుణానంత్య కృత్స్న స్వాధీనతామతిః ।**
**భక్త్యుత్పత్తి వివృద్ధ్యర్థం విస్తీర్ణా దశమోదితా ॥ 14**

దశమాధ్యాయమున భగవద్భక్తి ఏర్పడి, అది వృద్ధియగుటకు ఉపకరించు సర్వేశ్వరుని యొక్క అనంత కల్యాణగుణగణములు, సమస్తజగత్తుయొక్క స్వరూప, ప్రవృత్తులు పరమాత్మకు స్వాధీనముగా ఉన్నట్లు విశదీకరింపబడినవి.

**ఏకాదశే స్వయాథాత్మ్య సాక్షాత్కారావలోకనమ్ ।**
**దత్తముక్తం విది ప్రాప్త్యోః భక్త్యైకోపాయతా తథా ॥15**

ఏకాదశాధ్యాయమున తనదివ్య స్వరూపమును అర్జునునకు దర్శింపచేయుటకై, అతనికి దివ్యచక్షువునిచ్చుట, భగవంతుని తెలిసికొనుటకు, దర్శించుటకు, చివరకు ఆ స్వామిని పొందుటకు భగవద్భక్తియే చరమోపాయమని చెప్పబడినవి.

**భక్తి శ్రైష్ఠ్యముపాయోక్తిః అశక్తస్యాత్మనిష్ఠతా ।**
**తత్ప్రకారాస్త్వతిప్రీతిర్భక్తే ద్వాదశ ఉచ్యతే ॥ 16**

ద్వాదశాధ్యాయమున ఆత్మోపాసనకంటె భక్తిని ఉపాసించుట శ్రేష్ఠమని, దానిని ఉపాసన చేయుట చాలా సులభమని, ఆ భక్తిని పొందుటకు తగిన ఉపాయములను పేర్కొనుచు భక్తినిష్ఠుడు కాలేనివాడే ఆత్మోపాసన చేయవలెనని, అతనికి ఉపాదేయములైన గుణములు, భగవంతునికి తన భక్తులయందుండు మిక్కిలి ప్రేమ అనునవి చెప్పబడినవి.

**దేహస్వరూపమాత్మాప్తిహేతురాత్మ విశోధనమ్ ।**
**బంధహేతుర్వివేకశ్చ త్రయోదశ ఉదీర్యతే ॥ 17**

త్రయోదశాధ్యాయమున దేహస్వరూపము, ఆత్మజ్ఞానము పొందుటకు తగు ఉపాయము, ఆత్మస్వరూపశోధనము, శుద్ధాత్మకు ప్రకృతిసంబంధ రూపబంధమేర్పడుటకు గల సంబంధము, తద్వివేకము చూపబడినవి.

**గుణబంధవిధా తేషాం కర్తృత్వం తన్నివర్తనమ్ ।**
**గతిత్రయ స్వమూలత్వం చతుర్దశ ఉదీర్యతే ॥ 18**

చతుర్దశాధ్యాయమున శుద్ధాత్మకు గుణములు బంధములని, ఆ గుణములయొక్క కర్తృత్వము, వాటిని నివారించు విధానము, ఐశ్వర్యము, అక్షరము, భగవత్ ప్రాప్తియను గతిత్రయమునకు తానే కారణమని చెప్పబడినవి.

**అచిన్మిశ్రాద్విశుద్ధాచ్చ చేతనాత్పురుషోత్తమః ।**
**వ్యాపనాద్భరణాత్ స్వామ్యాత్ అన్యః పంచదశోదితః॥19**

పంచదశాధ్యాయమున పురుషోత్తముడైన సర్వేశ్వరుడు, సర్వత్ర వ్యాపించియుండువాడు, సమస్తమును భరించువాడు, సమస్తమునకు స్వామి కూడా కావున అచిన్మిశ్రుడైన బద్ధ చేతనుని కంటె, శుద్ధచేతనునికంటె,అతడు భిన్నుడని చెప్పబడినది.

**దేవాసుర విభాగోక్తిపూర్వికా శాస్త్రవశ్యతా ।**
**తత్త్వానుష్ఠాన విజ్ఞానస్థేమ్నే షోడశ ఉచ్యతే ॥ 20**

షోడశాధ్యాయమున దేవాసురవిభాగమును తెలుపుచు ప్రాప్యమైన తత్వము ప్రాప్త్యుపాయమైన కర్మాద్యనుష్ఠానములగురించిన జ్ఞానము, వేదరూపమైన శాస్త్రముల వలన కలుగుచున్నందువలన అట్టి జ్ఞానము దృఢముగా ఉండుటకై శాస్త్రమును అనుసరించుట అవశ్యమని చెప్పబడినది.

**అశాస్త్రమాసురం కృత్స్నం శాస్త్రీయం గుణతః పృథక్ ।**
**లక్షణం శాస్త్రసిద్ధస్య త్రిధా సప్తదశోదితమ్ ॥ 21**

సప్తదశాధ్యాయము శాస్త్రవిహితములు కాని కర్మలన్నియు, ఆసురములనియు, శాస్త్ర విహిత కర్మలు, సత్వాది గుణభేదమున ఉండుననియు, అట్లే శాస్త్రవిహిత

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1270**

* * *

**Read other books by Dr. N. L. Narasimhacharya @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Dr.+N.+L.+Narasimhacharya&id=453**